# పాప

కొనకొని కమల



"ఠంగ్....ఠంగ్.మని గడియారం గంటలు కొడుతుంటే మగత నిద్ర లోంచి త్రుళ్ళిపడి కళ్ళు విప్పాను.

అప్పటికే సూర్యుడు బారెడు పొద్దుపొడిచాడు. కిటికీలోంచి సూది ఎండ గదిలో సగం మేర పడుతూంది.

వంటగదిలోంచి పాప ఆరున్నొక్క రాగం వినిపిస్తూంది.

అమ్మ దాన్ని సముదాయించటానికి తంటాలుపడుతోంది. నాకు రాత్రంతా కడుపులో నొప్పి చంపేసింది. నిద్రలేక తలంతా దిమ్ముగా ఉంది.

పాప ఏడుపుకి ఆ తల నొప్పి మరింత ఎక్కువైనట్లు అనిపించింది.

ఈ మధ్య రోజురోజుకి పాప పేచీలు, అల్లరి ఎక్కువ అయిపోతున్నాయ్.

దీని అదరగండానికి హద్దు లేకుండా పోతూంది.

ఐదేళ్ళకే ఇది ఇంత ముక్కోపిగా తయారయ్యింది కదా. ముందుముందు దీనితో ఎలా వేగాలో, దీన్ని ఎలా పెంచి పెద్ద చెయ్యాలో నాకు అర్థం కావటం లేదు. తెల్లారి లేస్తూనే దేనికో ఒక దానికి పేచీ మొదలు పెడుతుంది. దాని గొంతెమ్మ కోరికలకి అంతు వుండదు. ఏది కోరితే అది తక్షణం కొనియ్యాల్సిందే! లేకపోతే ఇల్లు పీకి పందిరి వేస్తుంది.

ఒకసారి "ఫ్రాక్ కావాలి" అంటుంది. ఇంకోసారి "మాక్సి" అంటుంది. మరోసారి పట్టు పరికిణీ అంటుంది.

అదీగాకపోతే మూడు చక్రాల సైకిల్ అనో, గుర్రం అనో, 'కీ' ఇచ్చే బొమ్మ అనో, అవీ గాకపోతే బిస్కట్లు చాకలెట్లు బ్రెడ్, జాము .... ఇలా అది ఏం కావాలంటే అది తక్షణం అడిగిందే తడవుగా తెచ్చి ఇయ్యాల్సిందే.

లేకపోతే ఆ రోజంతా తిండి మానేసి జడలు వేయించుకోకుండా కాళ్ళు చేతులూ నేలకి కొడుతూ రాగం మొదలు పెడుతుంది.

ఎంత నచ్చచెప్పినా వూరుకోదు. దానిది పంతమే. కొట్టి కొట్టి ఆ దెబ్బలకి నా చెయ్యి విరగాల్సిందేగాని అది మాత్రం మాట వినదు. ఏడ్పి మొండిగా సాధిస్తుంది.

నిజానికి నేను దాన్ని పెద్దగా గారాబం చేసింది కూడా ఏమీ లేదు. అయినా ఇది ఎందుకిలా తయారయ్యిందో నాకు అర్థం కాదు.

పాప నా జీవితానికి ఆశాజ్యోతి!

నిజానికి నేను ఒక విధంగా దాని కోసమే బ్రతుకుతున్నాను. అది నా పంచప్రాణాలు. పాప లేనిరోజు నా బ్రతుకుకు అర్థమే లేదు.

అందుకే సాధ్యమైనంత వరకు నా అవసరాలు అన్నీ వాయిదా వేసి పాప కోరికల్ని తీరుస్తూనే వున్నాను. పాప పెరిగి పెద్దదయి ఆనందంగా జీవించాలి. ఏ విషయంలోనూ "లోటు" అన్నది జరగకూడదు; ఇదే నా తాపత్రయం.

సరిగ్గా నాలుగు సంవత్సరాల క్రితం "ఆయన" నన్ను, పాపని ఒదిలేశారు.

పాప కడుపున పడ్డ కొద్ది రోజులకే దురదృష్టం నన్ను వరించింది.

ఆయనకి "రజిత" అనే అమ్మాయితో పరిచయం కలిగింది. అనతికాలంలోనే అది విడదీయ్యరాని బంధంగా మారింది.

ఆ అమ్మాయి చాలా అందగత్తె. చదువుకుని ఉద్యోగం చేస్తూంది.

మావారు చాలా అందంగా వుండేవారు.

ఆ అమ్మాయి ఏం చెప్పిందో మావార్ని ఎలా వశం చేసుకుందో నాకు తెలియదు. పాప పుట్టిన రెండు నెల్లకి ఆయన నాకు "డైవోర్స్" చేశారు.

అన్నెం పున్నెం ఎరగని నాపై అభాండాలు వేశారు-నా ప్రవర్తన మంచిది కాదట. పాప నాకూ ఆయనకి పుట్టిన బిడ్డ కాదట!

ఆయన కేవలం నన్ను ఒదుల్చుకోవటానికే అంతటి అభియోగం మోపారు. విడాకులు ఇచ్చారు.

కాళ్ళు పట్టుకున్నాను.

కన్నీటితో ఆయన పాదాలు అభిషేకం చేశాను.

నన్ను, పాపను అన్యాయం చెయ్యొద్దని వేడుకున్నాను.

కాని ఆయన కరగలేదు.

శిలా విగ్రహంలా నామాటలు విన్నారు.

"నీమీద నాఅనురాగం చచ్చిపోయింది" అన్నారు.




# అంతకంటే వీల్లేదు

ఫస్ట్ స్టాండర్డ్ చదువుకున్న సరస్వతి తెచ్చిన ప్రోగ్రెస్ కార్డు చూసి తల్లి పార్వతి మండిపడి "తెలుగులో నీ కొచ్చిన మార్కులు ఇంకెవరికైనా మీ క్లాసులో వచ్చాయా?" అంది.

"లేదు మమ్మీ! నా వొక్కదానికే అలా వచ్చింది!" అంది సరస్వతి.

"మీకు తెలుగు చెప్పేదెవరు?" అంది పార్వతి.




"ఓ తెలుగు అయ్యవారున్నార్లే! నీకూ ఆయనే తెలుగు చెప్పాడటగా!" అంది సరస్వతి.

"నాకు తెలుగు చెప్పాడా? అయితే- పంగనామాలు పెట్టుకునే బట్టతలఆయనేనా? ఎర్రగా పొట్టిగా వుంటాడు!" అంది తల్లి గుర్తు చేసుకుంటూ.

"అవును మమ్మీ! పైగా నా తెలుగు పేపరిచ్చి 'మీ అమ్మకంటే నువ్వే నయం' అన్నాడు. నేనెవరో వివరాలు అడిగి తెలుసుకుని"-అంది సరస్వతి.

ఆ మాటలతో కడుపు మండిన పార్వతి రయ్యిమంటూ పంతులుగారి యింటికి కూతురితో వెళ్ళి "ఏం మేస్టారూ! నా కెప్పుడూ సున్నా వేసేవారు తెలుగులో! మా సరస్వతికి అరసున్నా వేసేరేమిటి?" అంది.

ఆమె మాటలకు పంతులుగారు నవ్వి ....
"తెలుగులో అరసున్నాకు కొంత విలువైనా ఉంది — సున్నాకు అదీ లేదుగదా! అందుకే మీకంటే మీ అమ్మాయే కాస్త నయమన్నాను. ఏ పేపర్లో అయినా అంతకంటే తక్కువ మార్కులు వేసే వీలులేదుగదా!"అన్నాడు.
సరస్వతీ పార్వతులు ఇక నిష్క్రమించారు.

—టీబీజాన్

అంతే!

సరిగ్గా నాల్గు సంవత్సరాల క్రితం చట్ట రీత్యా ఇద్దరం విడిపోయాము.

వృద్ధురాలైన మా అమ్మ తప్పించి నాకంటూ ఎవ్వరూ లేరు-ఏగాణి ఆస్తి లేదు. కాని ఒడిలో బిడ్డ!

ఆ తర్వాత నేను ఎన్ని కష్టాలు పడ్డానో, ఎన్ని అవమానాలు సహించానో, ఎంత హీనంగా బ్రతికానో ఆ భగవంతుడికి తెలుసు.

ఆఖరికి ఒక ప్రైవేట్ కంపెనీలో చిన్న ఉద్యోగం సంపాదించుకున్నాను. ఇప్పుడు అదే ా జీవనాధారం.

తోడునీడగా అమ్మ నాతోపాటే వుంటోంది. ఏదో ఇంత వండిపెడుతుంది. పాపకి ఐదేళ్ళు వచ్చాయి.

ఈమధ్య నా ఆరోగ్యం దెబ్బతింది. తరచూ కడుపునొప్పి వస్తూంది. ఆ నొప్పి నన్ను చంపేస్తూంది ఉద్యోగం చేసే శక్తి కూడా నాలో రోజురోజుకి అణగారి పోతోంది.

'దురదృష్టవశాత్తు నేనుగాని చచ్చిపోతే అమ్మ పాపల గతి ఏమిటి?'

తల్చుకొంటేనే భయం వేస్తుంది.

నెమ్మదిగా మంచం దిగి వంటగదివైపు వచ్చాను."నా మాట విను తల్లి.మా మంజు బంగారుబొమ్మ. అల్లరి చెయ్యదు-చక్కగా స్కూలుకి వెళుతుంది."అమ్మ దాన్ని గెడ్డం పట్టుకొని బుజ్జగిస్తూం ా.

పాప జుట్టంతా విరబోసుకుంది.

ఏడ్చి ఏడ్చి దాని పెద్ద కళ్ళు ఎర్రగా అయ్యాయి. దాని లేత గులాబి చెక్కిళ్ల కన్నీటితో నానిపొయ్యాయి.

వుండి వుండి "ఏక్.... ఏక్...." అని సన్నగా వెక్కిళ్ల పెడుతూంది.

కాళ్ళతోటి చేతోటి అందిన సామాను తన్ని పారేస్తూంది నన్ను చూస్తూనే దాని ఏడుపు ఎక్కువయింది.

"అమ్మా! మళ్ళీ ఎందుకే దీని పేచీ" నీరసంగా గడపలో కూర్చున్నాను.

అమ్మ చప్పున మొహం తిప్పుకుంది.

"ఏమో! దాన్నే అడుగు" అంది చాల ముభావంగా.

"మంజూ! ఇలారా! చిన్న పిల్లలా అస్తమానం అలా ఏడుస్తారా చెప్పు? చూడు అమ్మమ్మకి కూడా నీమీద కోపం వచ్చింది. అసలెందుకు పేచీ! నీకేం కావాలి చెప్పు?"

"...................."

"కొత్తబట్టలు కావాలా?"

"ఊహుఁ..............." పాప సన్నగా రాగం తీస్తూనే తల అడ్డంగా తిప్పింది.

"పోనీ.... తింటానికి బిస్కట్లు, కేకు కావాలా"

"ఊహుఁ...."

"ఆఁ.... లక్కపిడతలు కావాలా?"

"ఊహు...."

"మరేం కావాలి చెప్పు?"

పాప పెద్ద కళ్ళతో వాడిగా మా అమ్మకేసి చూసి మళ్ళీ నా కేసి చూసింది.

అది దారికి వస్తూంది. అందుకే ఓర్పు తెచ్చుకున్నాను.

"మరేం కావాలమ్మా?"

"................"

"ఓహో.... డాక్టరుగారమ్మాయి శాంతి కొనుక్కొన్నలాంటి డ్యాన్సింగ్ డాల్ కావాలని కదా నిన్న అడిగావ్...అంతేనా?"

పాప బుంగ మూతి పెట్టింది.

"ఊహు....అది కూడా ఏం కాదు"

"ఆఁ....మరేం కావాలి?చెప్పు...."ఎంత ఓపిక తెచ్చుకున్నా నా గొంతులో విసుగు వినిపిస్తోంది.

పాప గౌనుతో కళ్ళు తుడుచుకుంది. నుదుటిమీద వాలుతున్న జుట్టు మునివ్రేళ్ళతో పైకి తోసుకుని రెండు నిమిషాల సేపు రెప్ప వెయ్యకుండ దాని విశాలమైన కళ్ళతో వాలుగా నాకేసి చూసింది.

నాలో సహనం నశిస్తూంది.

కాని అలాంటి సమయాల్లో కొట్టినా తిట్టినా అది మరీ రెచ్చిపోతుంది.

అందుకే శాంతంగా లాలనగా అడిగాను.

"పాపా! నాకసలే ఒంట్లో బాగుండలేదు. ఓ ప్రక్క అఫీసుకి టైం అవుతోంది.నన్ను విసిగించక తొందరగా చెప్పు తల్లీ నీకేం కావాలి?"

"............"

"మంచి రిబ్బన్లు కావాలా?"

"ఊహు....అది కాదు మమ్మీ"

"మరి?"

"నాకు....ఊ........ నాకు మా నాన్న కావాలి! ఇప్పుడే కావాలి."

"...............................!?"

"వాళ్ళ శాంతికి, లల్లికి, మధుమతికి, జ్యోతికి అందరికి....అందరికి చక్కగా నాన్నలున్నారు. నాకే ఎందుకు లేరూ? వాళ్ళంతా నన్నెక్కిరిస్తున్నారు. నాకు నాన్న కావాలి. ఇప్పుడే కావాలి. ఇంకేంఅక్కర్లేదు. నాకునాన్నే కావాలి...."

పాప పెద్ద గొంతుతో ఏడుస్తూంది. నా గొంతు ెడారిపోయింది. నేను అవాక్కుగా అయిపోయాను. శిలావిగ్రహంలా విల్చున్న ఐదు సంవత్సరాల క్రితంనాటి ఆయనరూపమే నాకళ్ళముందుమెదుల్తూంది.

ఇప్పుడు పాపతోపాటు నేనూ ఏడుస్తున్నాను!